క్లుప్తంగా

ప్రసవాల సంఖ్య పెంచాలి

వీపనగండ్ల: గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణుల కు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న వసతులను వివరించినప్పుడే ప్రసవాలు రెట్టింపు అవుతాయని మండల వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. గ్రామాల్లో పనిచేస్తున్న సబ్‌సెంటర్‌లలో వైద్యులు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్‌లు గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేందుకు సూచనలను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు హేమవర్ధన్, శ్వేత, కరుణశ్రీ, భాగ్యశ్రీ, వైద్యసిబ్బంది కవిత, కేశవులు, కళమ్మ, విజయకుమారి, జహంగీర్ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం



కొత్తకోట: పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణానికి మండలంలోని రాణిపేట గ్రామానికి చెందిన దేశిరాములమ్మ, దేశినాగన్నయాదవ్ దంపతులు వారి కుమారులు దేశి మహేశ్‌యాదవ్, దేశి సాయికిరణ్ యాదవ్ రూ.2,51,116 విరాళాన్ని ఆ గ్రామ గురుస్వాములు రవీందర్‌రెడ్డి, ఆకుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రకటించారు. విరాళాన్ని అయ్యప్పసేవాసమితి అధ్యక్షుడు ధూపం నాగరాజు, అనిల్‌కుమార్, బలిజ లింగేశ్వర్, విశ్వనాథం గంగాధర్, ధన్వాడ వెంకటేష్, పబ్బ నరేందర్, వేముల సుధాకర్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, భీమ కిషోర్‌లకు అందజేశారు.

ఆర్థికసాయం అందజేత



పాన్‌గల్: మండలకేంద్రానికి చెందిన రిటైర్డు ఆర్మీ జవాన్ సిరాజుద్దీన్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న రిటైర్డు జవాన్లు తమ వంతు సహాయంగా బాధిత కుటుంబానికి రూ.20 వేలు ఆర్థికసాయాన్ని శుక్రవారం అందజేశారు. బాధిత కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని రిటైర్డు ఆర్మీ జవాన్ల సంఘం నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రెడ్డి, ఈఆర్‌కే రెడ్డి, నందకుమార్, తిరుపతయ్య, జీఎం నజీర్, హుస్సేన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

గోపాల్‌పేట: కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని గోపాల్‌పేట టౌన్ అధ్యక్షుడు శివన్న అన్నారు. గురువారం రాత్రి గోపాల్‌పేటకు చెందిన 20 మంది బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యే మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారని తెలిపారు.

సీజేఐపై దాడిని ప్రతిఒక్కరూ ఖండించాలి



వనపర్తి విద్యావిభాగం: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపా పలువురు మాట్లాడుతూ.. సీజేపై దాడినీ దేశ న్యాయ వ్యవస్థపై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. ఈనెల 13న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్లజెండాలతో నిరసన ప్రదర్శన చేపడుతామన్నారు. కార్యక్రమంలో కొమ్ము చెన్నకేశవులు, గట్టయ్య, మన్యం, రాజేష్, శ్రీనివాసులు, రామకృష్ణ, పవన్‌కళ్యాణ్, అజయ్, పి.శ్రీనివాసులు ఉన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి సన్మానం



కొత్తకోట: ప్రభుత్వం విడుదల చేసిన నీట్ ఫలితాల్లో కొత్తకోటకు మండలానికి చెందిన రవిసాగర్ కుమార్తె యం.రాజేశ్వరి నిర్మల్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించారు. ఈ సందర్భంగా బాల్యమిత్రుడు రవిసాగర్‌ని వారి మిత్రబృందం శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ దేశి పెంటన్న యాదవ్, మాజీమార్కెట్ డైరెక్టర్ పి.నరేందర్ సాగర్, నాగేష్‌సాగర్, కురుమూర్తి సాగర్, రాజు సాగర్, రవి, మహేష్‌యాదవ్ పాల్గొన్నారు.

సాగుకు సాంకేతిక దన్ను



కొత్తకోటలో వరికి చేనుపై స్ప్రే చేస్తున్న డ్రోన్

- పెరుగుతున్న డ్రోన్ల వినియోగం
- సులువుగా పురుగు మందు పిచికారీ
- కూలీల కొరతను అధిగమిస్తున్న రైతులు
- సబ్సిడీపై ఇవ్వాలని రైతుల విజ్ఞప్తి



కొత్తకోటలో డ్రోన్ సిద్ధం చేస్తున్న రైతు

కొత్తకోట రూరల్: గ్రామాల్లో రైతులు పాత పద్ధతులను పాటిస్తూనే వ్యవసాయంలో కొత్తగా వచ్చిన పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రస్తుత కాలంలో యంత్రాలపై మక్కువ చూపుతున్నారు. రైతులు సాగు చేస్తున్న పంటలకు చీడపీడల నివారణకు మందులను పిచికారీ చేయడం కోసం డ్రోన్‌లను వినియోగించేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొత్తకోట మండలంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులు వరి పంటలకు డ్రోన్‌ల ద్వారా మందులు పిచికారీ చేయడం వల్ల మంచి ఫలితాలు రావడంతో రైతులంతా డ్రోన్‌ల వైపు మొగ్గు చూపుతున్నారు.

కానరానీ హ్యాండ్ పంపులు..

గతంలోని రైతులు సాగు చేసిన పంటలపై పురుగు మందులు పిచికారీ చేయాలంటూ హ్యాండ్ పంపులను వాడేవారు. కాలానుగుణంగా ప్రస్తుతం చార్జింగ్ పంపులు, పెట్రోల్ పంపులు, బ్యాటరీ స్ప్రేయర్‌లను వినియోగిస్తున్నారు. వీటితో మందులు పిచికారీ చేయాలంటే కనీసం ముగ్గురు కూలీలు తప్పనిసరి ఉంటుంది. ప్రస్తుతం గ్రామాల్లో కూలీల కొరత అధికంగా ఉండటంతో పంటలు సాగు చేస్తున్న రైతులు సరైన సమయానికి మందులు పిచికారీ చేయకపోతే నష్టపోవాల్సి వస్తుందనే ఉద్దేశంతో కూలీల కొరతను అధిగమించడానికి ప్రస్తుతం కొత్తకోట మండలంలోని రైతులు డ్రోన్‌లతో పురుగు మందులను స్ప్రే చేయడం సులువవుతోందని అంటున్నారు. గత నాలుగేళ్లుగా గ్రామాల్లో రైతులు నెమ్మదిగా ఉపయోగించడం మొదలుపెట్టారు.

తక్కువ సమయంలో ఎక్కువ పిచికారీ..

డ్రోన్ స్ప్రేయర్ ఉపయోగించడంతో తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పంటలపై పురుగు మందులు పిచికారీ చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతోంది. డ్రోన్ స్ప్రేయర్‌కు కెమెరా అమర్చి ఉండి బ్యాటరీతో నడుస్తుంది. రిమోట్ కంట్రోల్ ఆధారంగా దీనికి ఉపయోగిస్తూ కేవలం 10 నిమిషాల్లో ఎకరా పొలం పంటపై పురుగుమందు పిచికారీ చేయవచ్చు. 10 లీటర్ల ట్యాంక్ ఉంటుంది. బ్యాటరీతో కలిపి స్ప్రేయర్ బరువు 13 కిలోల బరువు ఉంటుంది. ఎకరా పొలంలో పిచికారి అనంతరం బ్యాటరీ మార్చుకోవాల్సి ఉంటుంది. కెమెరా ఆధారంగా పిచికారి ఒకే స్థాయిలో మందును పిచికారీ చేసే అవకాశం ఉంటుంది.

సబ్సిడీపై ఇవ్వాలి



ఆధునిక సాంకేతిక పద్ధతులు వ్యవసాయంలో ఉపయోగించాలని అధికారులు, ప్రభుత్వం చెబుతున్నప్పటికీ రైతులకు పరికరాలను సబ్సిడీపై అందించడం లేదు. డ్రోన్ స్ప్రేలతో పంటలకు సమానంగా మందులు పిచికారీ, సమయం ఆదా, ఖర్చులు తగ్గ డం వంటి అనేక లాభాలు కలుగుతాయి.

– కావలి రవికుమార్, రైతు, కానాయపల్లి

ప్రైవేట్ ఉద్యోగం వదిలి..



నేను డిగ్రీ వరకు చదువుకు న్నాను. ఓ ప్రైవేట్ బ్యాంక్‌లో రిక వరీ ఏజెంట్‌గా పనిచేశాను. మూడునెలలపాటు డ్రోన్ స్ప్రేచేసే విధానంపై శిక్షణ తీసుకున్నాను. ప్రస్తుతం నలుగురికి ఉపాధి కల్పిస్తున్నారు. ఎకరాకు 5నుంచి 10నిమిషాల సమ యం పడుతుంది. నిరుద్యోగులకు సబ్సిడీ ద్వారా డ్రోన్‌లు ఇవ్వాలి.

– రవి, డ్రోన్ ఆపరేటర్, కొత్తకోట

ఆధునిక పద్ధతులు పాటించాలి



వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పద్ధతులు రైతుల కష్టాన్ని తగ్గించడంతో పాటు ఉత్పత్తి పెరగడానికి దోహదపడతాయి. డ్రోన్‌స్ప్రేలపై ఆసక్తి చూపుతున్నప్పటికీ, అధిక ధరల కారణంగా చాలామంది కొనలేక పోతున్నారు. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా వీటిని అందజేస్తే రైతులకు పెద్ద మద్దతు లభిస్తుంది.

– దామోదర్, ఏడీఏ, కొత్తకోట

స.హ.చట్టంపై అవగాహన కలిగి ఉండాలి



పాన్‌గల్‌లో మాట్లాడుతున్న తహసీల్దార్

వీపనగండ్ల: సమాచార హక్కుపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉన్నప్పుడే ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజల మధ్య జవాబుదారి తనం పెరుగుతుందని తహసీల్దార్ వరలక్ష్మి, నయాబ్ తహసీల్దార్ గడ్డ శివకుమార్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉద్యోగులకు, ప్రజలకు సమాచార హక్కుచట్టం వల్ల కలిగే ప్రయోజనాలు చట్టాన్ని ఉపయోగించుకునే తీరుతెన్నులపై వివరించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాన్‌గల్:సమాచార హక్కు చట్టంపై తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసే సిబ్బందికి కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి, ఎంపీడీఓ గోవింద్‌రావు, డీటీ అశోక్‌కుమార్ మాట్లాడారు. సమావేశంలో కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: ప్రభుత్వం, ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న సమాచారం తెలుసుకోవడం అందరికి ఆర్టీఐ చట్టం అవకాశం కల్పించిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సైదులు అన్నారు. శుక్రవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో 2005 సమాచారం హక్కు వారోత్సవాల్లో భాగంగా స్థానిక కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భాగ్యవర్ధన్‌రెడ్డి, టీజే విశ్వేశ్వర్, రాఘవేందర్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి ఏకే కురుమూర్తి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సుద్దాల హనుమంతుకు ఘన నివాళి

వనపర్తి టౌన్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఓ చేతిలో కలం గళమెత్తి, మరో చేతితో గన్ను పట్టి పోరాడిన సాయుధ పోరాట కవి గీతం సుద్దాల హనుమంతు పోరాటాలు మరువలేనివని మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ రాజారామ్ ప్రకాశ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో హనుమంతు వర్ధంతిని నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిరాజాచారి, నరసింహశర్మ, ప్రజా, దేవన్ననాయుడు, బాలేమియా, చింతకుంట కుర్మయ్య, పరమేశ్వరాచారి, రమేష్ చారి, గంగాధర్ చారి, శ్రీనివాసశెట్టి, దశరథం పాల్గొన్నారు.

చైతన్య యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక



గోపాల్‌పేట: రేవల్లి మండలంలోని తల్పునూరు గ్రామంలో శుక్రవారం చైతన్య యువజన సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడిగాతెప్ప భాస్కర్ , ఉపాధ్యక్షుడిగా రఫిక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. కాగా ఓటింగ్ విధానంతో ఎన్నికలు నిర్వహించారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

పాన్‌గల్: ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలకు దూరంగా ఉంటారని వైద్యుడు చంద్రశేఖర్ అన్నారు. డ్రైడే ఫ్రైడేలో శుక్రవారం జమ్మాపూర్ గ్రామంలో వైద్యసిబ్బందితో పర్యటించి సీజనల్ వ్యాధుల నివారణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

అమరచింత: పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ నాగరాజ్ అన్నారు. ఫ్రైడే..డ్రైడేలో భాగంగా శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుధ్య పనులను చేపట్టి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వర్షాల కారణంగా వరదనీరు ఇంటి ముంగిళ్లలో నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు వర్షపునీరు ముందుకు వెళ్లేలా చూడాలన్నారు.



పాన్‌గల్‌లో జమ్మాపూర్‌లో రక్త నమూనాలను సేకరిస్తున్న వైద్య సిబ్బంది

బస్సులు నడపాలంటూ విద్యార్థుల రాస్తారోకో



రాస్తారోకో నిర్వహిస్తున్న గ్రామస్తులు

ఆత్మకూర్: ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేస్తూ నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నామని తమ గ్రామం మీదుగా ఆర్టీసీ బస్సులను నడపాలంటూ మూలమల్ల గ్రామస్తులు, విద్యార్థులు రాస్తారోకో నిర్వహించారు. శుక్రవారం గ్రామం మీదుగా వచ్చిన ఆర్టీసీ బస్సు అడ్డుకుని నిరసన తెలిపారు. మస్తిపురం రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో గద్వాలకు వెళ్లే బస్సులు మూలమల్ల మీదుగా నడుస్తున్నాయని కేవలం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే తమ గ్రామం గుర్తుకు రావడం విచారకరమని అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిత్యం తమ గ్రామం మీదుగా బస్సులను కొనసాగించాలని గద్వాల డీఎంకు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు ప్రయోజనం



వీపనగండ్ల లో చెక్కు అందజేస్తున్న అధికారి

వీపనగండ్ల: పేదరికంలో ఉండి అనారోగ్యాలకు గురవుతున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతో ఆర్థిక వెసులుబాటును కల్పిస్తుందని నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి నర్సింహ అన్నారు. శుక్రవారం కల్వరాల్ల గ్రామంలో మదుగని బాలరాజుకు సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి వచ్చిన రూ.22 వేల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం, జావిద్, బాలస్వామి, గోపాల్‌రెడ్డి, భాస్కర్, సాయిరాం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థిక భరోసాను కల్పిస్తుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తులసిరాజ్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దేవరపల్లి గ్రామంలో ఇద్దరు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. రాష్ట్రమంత్రి, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కృషి ఫలితంగానే బాధితులకు లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు డైరెక్టర్ మణెమ్మ, నాయకులు తిరుపతయ్య, గోవర్ధన్‌చారి, మణ్యం, శేఖర్, సోమాంజీ, కుర్మన్న, సతీష్, రాంచందర్‌జీ, వెంకటేష్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

‘బీఆర్‌ఎస్ నాయకులు బాకీ కార్డులతో తిరగడం విడ్డూరం’



రైతులకు వేరుశనగ విత్తనాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

కొత్తకోట రూరల్: పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలను మోసం చేసి కోట్ల ప్రజాధనాన్ని అక్రమంగా ఆర్జించిన మీరు తెలంగాణ ప్రజలకు మీ చర్మంతో చెప్పులు కుట్టించిన తప్పులేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో రైతు వేదికలో రైతులకు ఉచిత వేరుశనగ విత్తనాల పంపిణీలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం రైతులకు అందజేయాల్సిన రాయితీపై వ్యవసాయ పనిముట్లను, రాయితీపై విత్తనాలను, ఎరువులను, స్పింక్లర్లను, డ్రిప్‌పైపులను, రాయితీపై అందించే యాంత్రికరణ తోపాటు ఇంకా అనేక వాటిని పూర్తిగా నిలిపేసి కేవలం రైతు బంధు పేరుతో రైతులను మోసం చేసిందన్నారు. వనపర్తిలో భూకబ్జాలు చేసి చెరువు కట్టల పేరున అభివృద్ధి మాటున రూ.400 కోట్లు అక్రమార్జన చేసిన వ్యక్తులకు బాకీ కార్డులు పట్టుకొని తిరిగే అర్హత ఎక్కడిదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు, రాకృష్ణారెడ్డి, విజయవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు రమేష్‌గౌడ్, వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకున్నది ఇందిరమ్మ ప్రభుత్వం

వనపర్తి రూరల్: మొదటి నుంచి రైతులను ఆదుకున్నది ఇందిరమ్మ ప్రభుత్వమేనని, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కాల్వలు తవ్వి సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామంలో రైతువేదికలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్లు శ్రీనివాస్‌గౌడ్, ప్రమోదిని, సింగిల్ విండో చైర్మన్ గౌని కోదండరామిరెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్‌రెడ్డి, కురుమూర్తి, సురేందర్‌గౌడ్, వెంకటస్వామి, రమేష్‌గౌడ్, రంజిత్ కుమార్, రామిరెడ్డి, శ్రీహరిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్జీఎఫ్ ఉమ్మడి జిల్లా పోటీలకు ఎంపిక



ఆత్మకూరులో అనితను అభినందిస్తున్న పీడీ..



జిల్లా మొదటి బహుమతిని సాధించిన విద్యార్థినులు

ఆత్మకూర్: ఉమ్మడి జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ సబ్‌జూనియర్స్ కబడ్డీ, వాలీబాల్ పోటీలకు ఆత్మకూర్‌కు చెందిన విద్యార్థినులు ఎంపికయ్యారని ఫిజికల్ డైరక్టర్ సంతోషమురళి, కోచ్ ఖాదర్ తెలిపారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న అనిత కబడ్డీఅండర్–14 విభాగంలో, సహస్ర, పూజిత, చంద్రిక, శివలత అండర్–17 వాలీబాల్ విభాగంలో ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వివరించారు. వనపర్తిలో జరిగిన క్రీడల్లో ప్రతిభను చాటడంతో ఈ నెల 13 గద్వాలలో కబడ్డీ, జడ్చర్లలో వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని వివరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలరాజు, మార్కెట్‌చైర్మన్ రహ్మతుల్లా, ఉపాధ్యాయులు తదితరులు విద్యార్థులను అభినందించారు.

సత్తాచాటిన విద్యార్థినులు..

జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్–17 వాలీబాల్ పోటీల్లో ఆత్మకూర్ బాలికల పాఠశాల విద్యార్థినులు జిల్లా మొదటి బహుమతిని సాధించి సత్తాచాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆత్మకూర్ విద్యార్థినులను అభినందించారు.

ఎస్‌జీఎఫ్ అండర్–14 కబడ్డీలో ప్రతిభ



అమరచింతలో జిల్లాకబడ్డీ జట్టు క్రీడాకారులతో పీడీలు

అమరచింత: ఎస్‌జీఎఫ్ అండర్–14 జిల్లా స్థాయి క బడ్డీ పోటీల్లో పాల్గొన్న అమరచింత విద్యార్థులు జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్లు మధు, రవికిరణ్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం జి ల్లా కేంద్రంలో జరిగిన కబడ్డీపోటీల్లో పాల్గొన్న కా వ్య, భవ్యశ్రీ, జీవిత, వినయ్, వెంకటేష్ చక్కటిప్రతిభతో తమ క్రీడను ప్రదర్శించడంతో జిల్లా మొ దటి బహుమతిని సాధించడం జరిగిందన్నారు. గ్రా మానికి చెందిన పలువురు విద్యార్థులు జిల్లా జ ట్టుకు ఎంపిక కావడం హర్షనీయమన్నారు.

వాలీబాల్‌లో ప్రథమ బహుమతి



పాన్‌గల్‌లో జిల్లాస్థాయి ప్రథమ బహుమతి సాధించిన జట్టు

పాన్‌గల్: ఎస్‌జీఎఫ్ అండర్–17 బాలుర విభాగం వాలీబాల్ జిల్లాస్థాయిలో మండలం జట్టు ప్రథమ బహుమతి సాధించినట్లు పీడీ శ్యామల శుక్రవారం తెలిపారు. మండలస్థాయి వాలీబాల్ జట్టు ప్రతిభ చూపి జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించడంపై ఎంఈఓ ఆనంద్, జీహెచ్‌ఎంలు, పీడీలు, పీఈటీలు హర్షం వ్యక్తం చేశారు.

హామీలు నెరవేర్చని కాంగ్రెస్



నాయకులతో మాజీ ఎమ్మెల్యే చిట్టెం

అమరచింత: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని నందిమళ్ళ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు బీఆర్‌ఎస్‌లో చేరారన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో వచ్చిన వారికి మాజీ ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ కల్లబొల్లి మాటలకు మొసపోయిన ప్రజలు ఇప్పుడిప్పుడు తేరుకుంటున్నారన్నారు.కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఉమ్మడి మండలాల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, రమేష్ ముదిరాజ్, ఎస్‌ఎ.రాజు, బీఆర్‌ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

కేసులు వేసి రిజర్వేషన్లు అడ్డుకోలేరు



కొత్తకోట చౌరస్తాలో మానవహారంగా నిలబడి ధర్నా చేస్తున్న బీసీ నాయకులు

కొత్తకోట: బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలుకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు స్టే విధించడంతో బీసీ కుల సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై బీసీలు కన్నెర్ర చేశారు. అందులో భాగంగానే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం మానవహారాలు బంద్‌లో విద్యా సంస్థలు, వ్యాపార సముదాయాలు, ప్రజల సహకారంతో బంద్‌ను విజయవంతం చేశారు. అనంతరం రాములు యాదవ్ మాట్లాడారు. కార్యక్రమంలో భీమన్ననాయుడు, బాలరాజు గౌడ్, కొత్తగంగాధర్, కురుమూర్తి, విజయ్, శివశంకర్, రామకృష్ణ, తిరుపతయ్య, ప్రకాష్ నాయుడు, నాగరాజునాయుడు, జ్ఞానేశ్వర్, రాము, శివ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

వనపర్తి రూరల్: కాంగ్రెస్ పార్టీ బీసీలను నమ్మించి మోసం చేసిందని, స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బీసీలు ఐక్యం కావాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ అన్నారు. శుక్రవారం పెబ్బేరు పట్టణ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఒకటో వార్డులో నిర్వహించిన బాకీ కార్డుల కార్యక్రమంలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలసి ఆయన పట్టణంలోని కర్రెమ్మగుడి దగ్గర బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దిలీప్‌కుమార్‌రెడ్డి, వనం రాములు యాదవ్, మున్సిపల్ మాజీచైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, సాయినాథ్, కర్రెస్వామి, వడ్డే ఈశ్వర్, రాజశేఖర్, విశ్వరూం, హరిశంకర్‌నాయుడు, మేకల ఎల్లయ్య, బీచుపల్లి, సాయిరెడ్డి, మెగులయ్య పాల్గొన్నారు.

పాన్‌గల్: రాజ్యాంగ సవరణ లేకుండా రిజర్వేషన్ల పెంపు చట్ట విరుద్ధమని కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలిసి కూడా స్థానిక ఎన్నికలకు వెళ్లడం బీసీలను మోసగించడమేనని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వీరసాగర్, పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో తిలకేశ్వర్‌గౌడ్, భాస్కర్ రెడ్డి, సుధాకర్‌యాదవ్, రాజేష్‌రెడ్డి, దశరథనాయుడు, దామోదర్‌రెడ్డి, యాదగిరిచారి, రాంచందర్‌రావు, బాలస్వామియాదవ్, కృష్ణయ్యగౌడు, శేషయ్యానాయుడు, తిరుపతయ్యానాయుడు, రాఘవేందర్, జంపన్నయాదవ్ పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: అగ్రవర్ణాల నాయకులు కావాలనే కోర్టుల్లో కేసులు వేసి రిజర్వేషన్లను అడ్డుకోవాలని చూస్తున్నారని మండల బీసీ సంఘాల నాయకులు రాళ్ళకృష్ణయ్య, ఆశన్న, జన్ను మధు, చిన్న ఆంజనేయులు, లింగస్వామి, నరేందర్, బుచ్చిబాబుగౌడ్ అన్నారు. కార్యక్రమంలో ప్రతాప్, నరేందర్, క్యామ రాములు పాల్గొన్నారు.



వనపర్తిలో మాట్లాడుతున్న సతీష్‌యాదవ్



కొత్తకోటలో ధర్నాలో బీసీ సంఘాల నాయకులు

వనపర్తి విద్యావిభాగం: బీసీ రిజర్వేషన్లపై నక్క నాటకాలు ఆడుతున్న అగ్రవర్ణ రాజకీయ నాయకులకు బుద్ధి ప్రసాదించాలంటూ అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం వనపర్తిలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ సతీష్‌యాదవ్ మాట్లాడారు. కార్యక్రమంలో బీసీసమాఖ్య అధ్యక్షుడు నర్సింగరావు, విజయ్ యాదవ్, దేవేంద్రం, నర్సింగరావు, ప్రకాష్, శివ నారాయణ, ఏదుల మోహన్‌రావు పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349
వనపర్తి ఎం. జగదీశ్వర్ - 9912370010
కొత్తకోట / పెబ్బేర్ ఇ. రాజశేఖర్ గౌడ్ - 97000 09392
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండంత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :

జబ్బార్ లాల్ :
9553955603